

తుంగతుర్తి : గానుగబండలో మాట్లాడుతున్న సర్పంచ్ రామ్‌చంద్రారెడ్డి



నాగారం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య

# బీఆర్‌ఎస్ గెలుపుతోనే నిరంతర అభివృద్ధి

మోత్కూరు, అక్టోబర్ 20 : బీఆర్‌ఎస్ గెలుపుతోనే నిరంతర అభివృద్ధి జరుగనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ తెలిపారు. గ్రామ శాఖల కార్యకర్తల సన్నాహక సమావేశంలో భాగంగా శుక్రవారం మండలంలోని రాగిబావి, పనకబండ గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, సర్పంచులు రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేశ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు దాసరి తిరుమలేశ్, ఆయా గ్రామాల అధ్యక్షులు స్వామి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

### మెజార్టీ కోసం కృషి చేయాలి..

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, మెజార్టీ కోసం కార్యకర్తలు కృషి చేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి అన్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నాయకత్వంలో కాళేశ్వరం జలాలు నియోజకవర్గంలో పారుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కమిటీ సభ్యుడు జంగ శ్రీను, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, బూత్ కమిటీ కన్వీనర్ అవిశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి..

నాగారం : ఈ 29న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ తుంగతుర్తి ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రామ్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు పొదిల రమేశ్, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, మండల నాయకులు గుంటకండ్ల ముకుందారెడ్డి, సాంపేట అశోక్, వెంకటనారాయణ, సుధాకర్‌రెడ్డి, ప్రేమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ సోమలింగం, గ్రామ శాఖ అధ్యక్షులు నాతి మహేశ్, మల్లేశ్, ఆంజనేయులు, యాదగిరి, వేణు, బాబు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గానుగుబండ, తూర్పుగూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గానుగబండ సర్పంచ్ నల్లు రామ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. తిరుమలగిరిలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గాదరి కిశోర్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో తూర్పుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గునిగంటి యాదగిరి, గానుగుబండ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, జిల్లా నాయకులు గుండగాని రాములు, జటంగి రమేశ్, మాజీ ఎంపీటీసీ గుండగాని దుర్గయ్య, మాజీ డైరెక్టర్లు కంచర్ల కుశలవరెడ్డి, శ్రీహరి, యూత్ అధ్యక్షుడు పంజాల ప్రవీణ్, వీరన్న, పోలెపాక సోమయ్య, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మోత్కూరు : పనకబండలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి



ప్రచారంలో వృద్ధుడితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

# బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- పార్టీ మ్యానిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం
- మిర్యాల, లింగంపల్లిలో ఎన్నికల ప్రచారం

నూతనకల్, అక్టోబర్ 20 : బీఆర్‌ఎస్ పార్టీతోనే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని, పార్టీ మ్యానిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్యాల గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మిర్యాల, లింగంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ప్రస్తుతం రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తుండుగా వాటిని రూ.16 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం కింద రూ.2 లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని సీఎం ప్రకటించినట్లు తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళకు రూ.3 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు చెల్లిస్తామన్నారు. పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా పథకం కల్పిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి తనకు ఎమ్మెల్యే అవకాశం కల్పించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచ్ కనకటి సునీతావెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, సర్పంచులు గోరుగంటి ఉషారామకిషన్, పట్టేటి వినోద రాజు, మున్న మల్లయ్య, బత్తుల సాయిల్‌గౌడ్, బద్దం ప్రశాంత్‌రెడ్డి, జక్కి పరమేశ్, మన్నెం రమేశ్, పెద్దింటి మధు, మన్నెం సైదులు, బత్తుల విజయ్, బత్తుల సురేశ్ పాల్గొన్నారు.



మిర్యాల గ్రామంలో ప్రచారానికి హాజరైన గ్రామస్తులు

## శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదం : ఎస్‌ఐ సైదులు

నాగారం, అక్టోబర్ 20 : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని నాగారం ఎస్‌ఐ సైదులు అన్నారు. పస్తాల గ్రామంలో దసరా, బతుకమ్మ సందర్భంగా నిర్వహించే కబడ్డీ, కోలాట పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ, నాగయ్య, ఎంపీటీసీ బండగొర్ల నరేశ్, అంజయ్యగౌడ్, అశోక్, గాజుల కిశోర్, కడారి వీరస్వామి, అనీల్, వార్డు సభ్యులు, కబడ్డీ అసోసియేషన్ బృందం పాల్గొన్నారు.

## పేదల శ్రేయస్సుకే ఆరాధ్య సేవలు

- ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణీశ్రీకాంత్‌రాజు

మోత్కూరు, అక్టోబర్ 20 : గ్రామీణ ప్రాంత పేద ప్రజల శ్రేయస్సు కోసం ఆరాధ్య ఫౌండేషన్ పని చేస్తున్నదని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణీశ్రీకాంత్ రాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఫౌండేషన్ యాదాద్రి జిల్లా, మోత్కూరు మండల నూతన కమిటీ నియామకం సందర్భంగా మాట్లాడుతూ.. ఫౌండేషన్ సభ్యులు తమకు ఇష్టమైన వారికి స్వేచ్ఛగా వేటు వేసుకోవచ్చన్నారు. ఫౌండేషన్ సేవలకు రాజకీయ రంగు రుద్దవద్దన్నారు. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా మోత్కూరుకు చెందిన గనగాని నర్సింహ, గౌరవాధ్యక్షుడిగా దబ్బెటి సాంబాబు, మండలాధ్యక్షుడిగా పాటిమట్లకు చెందిన కురిమేటి యాదయ్యను ఎన్నుకున్నారు. వారితో పాటు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఎస్‌ఎన్‌చారి అధ్యతన జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సభ్యులు ఎలిమినేటి జాహంగీర్, యాకయ్య, లక్ష్మణాచారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్‌రాజు

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అర్వపల్లి, అక్టోబర్ 20 : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన జాగంటి మార్కు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సీఎం సహాయ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు కాగా చెక్కును శుక్రవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల దశరథ రామారావు, జడ్పీహెచ్ఎస్ ఎస్ఎంసీ చైర్మన్ తండు లింగమూర్తి, బొల్లం బాలరాజు, కొణతం వినయ్‌రెడ్డి, నిమ్మనగోటి కిరణ్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

తిరుమలగిరి, అక్టోబర్ 20 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు దసరా పండుగ సందర్భంగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుంచి మంగళవారం వరకు మార్కెట్‌కు సెలవులు కావునా రైతులు మార్కెట్‌కు ధాన్యం తీసుకురావద్దని సూచించారు. బుధవారం మార్కెట్ యధావిధిగా నడుస్తుందని పేర్కొన్నారు.

## అభివృద్ధికి అండగా బీఆర్‌ఎస్‌లో చేరికలు : ఉపేందర్

అర్వపల్లి, అక్టోబర్ 20 : తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధికి అండగా ఉండేందుకు జాజిరెడ్డిగూడేనికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు తిరుగు లేదని, మూడోసారి తుంగతుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో నోముల శ్రీను, మెరుగు వీరమల్లు, కోటమర్తి నారాయణతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణీనాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, నర్సింగ వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, పెద్ది శ్రీనివాస్, నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా నాయకుడు ఉపేందర్

## మైనారిటీల మద్దతు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కే

- కో ఆప్షన్ సభ్యుడు మౌలానా ఆజాద్

తిరుమలగిరి, అక్టోబర్ 20 : తుంగతుర్తి నియోజక వర్గంలోని ముస్లిం మైనార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు కో ఆప్షన్ సభ్యుడు మౌలానా ఆజాద్ తెలిపారు. తమ మద్దతు కిశోర్‌కే అని స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఇటీవల మైనార్టీలకు రూ.లక్ష సాయం అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ముస్లింలకు చేయూత నివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అబ్బాస్, షరీఫ్, పాషా పాల్గొన్నారు.